


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
నవంబరు 16, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# రాణా ప్రాంగణంలో పేలుడు

**9 మంది మృతి .. 32 మందికి గాయాలు**

**స్వాధీనం చేసిన రసాయనాల పరిశీలన సమయంలో ప్రమాదం**



శ్రీనగర్/న్యూఢిల్లీ: హర్యాణాలో ఫరీదాబాద్‌లో ఉగ్ర శ్రేణికి చెందినవారు నిల్వచేసిన భారీ పరిమాణంలో పేలుడు రసాయనాలు స్వాధీనం చేసి వరుస అరెస్టులతో ముందుకు సాగుతున్న జమ్మూకశ్మీర్ పోలీసులు గొప్ప విజయాలు సాధిస్తుండగా, అకస్మాత్తుగా వారిని విషాదం చుట్టు ముట్టింది. రూల్‌బుక్ ప్రకారం స్వాధీనం చేసిన రసాయనాల నుంచి నమూనాలు తీసుకుని పరీక్షశాలకు పంపే ప్రక్రియలో ఉండగానే అవి ఒక్కసారిగా విస్ఫోటనం చెంది, మొత్తం తొమ్మిది మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అదనంగా 32 మంది తీవ్రంగా గాయపడ్డారు. తీవ్ర గాయాలతో ఉన్న వారిని వెంటనే శ్రీనగర్‌లోని శ్రీ మహారాజా హరి సింగ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ దుర్ఘటన శ్రీనగర్ పరిసర ప్రాంతమైన నౌగామ్ పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో జరిగింది. తొలుత ఈ పేలుడుకు ఒక తీవ్రవాద గ్రూప్ బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటించినా,

(మిగతా 2వ పేజీలో)



# జూబ్లీహిల్స్ ఫలితంపై రాహుల్ , ఖర్గే నుంచి రేవంత్‌కి అభినందనలు

**స్థానిక పోరుకు కాంగ్రెస్‌కు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్**

- అదే స్ఫూర్తిని గ్రామస్థాయికీ తీసుకెళ్లాలని సూచన
- ఐక్యతతో స్థానిక ఎన్నికల్లో ముందుకు సాగాలని ఆదేశాలు
- బీసీలకు 42% కోటా అమలు చేయాలని స్పష్టత
- రాష్ట్ర సీఎం, డిప్యూటీ సీఎం, టీపీసీసీ హెడ్‌కు రాహుల్, ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో సమావేశం
- విజేత అయిన నవీన్ యాదవ్‌కు జాతీయ నాయకుల శుభాకాంక్షలు
- కేబినెట్ సమావేశంలో స్థానిక ఎన్నికలపై కీలక నిర్ణయం

న్యూఢిల్లీ: రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు కాంగ్రెస్ కేంద్రాధికారులు సూత్రప్రాయంగా అనుమతి ఇచ్చినట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితంతో వచ్చిన వేగం తగ్గకుండా, అదే ఊపును రాబోయే స్థానిక ఎన్నికల్లో కొనసాగించాలని ఢిల్లీ నాయకత్వం రాష్ట్ర నేతలకు సూచించినట్లు వార్తలు వెలువడ్డాయి. దీనిపై మంత్రివర్గం చర్చించి అధికారిక నిర్ణయానికి రావాలని సూచనలు ఇచ్చినట్లు తెలిసింది. అదేవిధంగా బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయడంపై పార్టీ స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చినట్లు చెబుతున్నారు.

**ఢిల్లీ పర్యటనలో కీలక సమావేశాలు**

శనివారం ఢిల్లీలో రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వరుసగా సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లో విజయాన్ని సాధించిన నవీన్ యాదవ్‌ను

(మిగతా 2వ పేజీలో)




**'ఐ-బొమ్మ' నిర్వాహకుడు ఇమ్మడి రవికి 14 రోజుల రిమాండ్.. చంచల్‌గూడ జైలుకు తరలింపు**

నిన్న ఫ్రాన్స్ నుంచి వచ్చిన ఇమ్మడి రవి కూకట్‌పల్లిలోని అతని ఫ్లాట్‌లో అదుపులోకి నాంపల్లి కోర్టులో హాజరుపరిచిన పోలీసులు



**బీహార్‌లో ఓటమి వేళ లాలూ ప్రసాద్‌కు మరో షాక్... రాజకీయాలకు, కుటుంబానికి కుమార్తె గుడ్‌బై!**

రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన రోహిణి ఆచార్య



# తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్ కావడంతో కేసు నమోదు

ఎన్ఐసీ నిపుణులు

విదేశీ గేమింగ్ యాప్‌ల ప్రమేయంపై అనుమానం

# ముహూర్తం ఖరారు సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్‌కు లైన్ క్లియర్



హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి ఊహించని ఉత్సాహాన్ని, రాజకీయంగా కొత్త బలాన్ని ఇచ్చింది. ఈ గెలుపును పునాదిగా చేసుకుని ప్రభుత్వం ఇక స్థానిక సంస్థల ఎన్ని కలకు పూర్తిస్థాయిలో సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా...గ్రామీణ ప్రాంతాల్లో తమ పట్టును మరింత బలోపేతం చేసుకోవడానికి ఈ ఎన్నికలను ఒక సువర్ణావకాశంగా కాంగ్రెస్ భావిస్తోంది. ఈ మేరకు ఈ నెల 17వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. దీనిలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ వెనుకబడిన తరగతుల, రిజర్వేషన్ల అంశం ప్రభుత్వం ముందు ఉన్న అతిపెద్ద సవాలుగా మారింది. గతంలో ప్రవేశపెట్టిన 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టపరమైన లీగల్, సమస్యలు, అడ్డంకులు ఎదురవుతున్న నేపథ్యంలో, అధికారులు మరో నివేదికను సిద్ధం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం: షెడ్యూల్డ్ కులాలు

(మిగతా 2వ పేజీలో)

# ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్టు

iBOMMA



## కరేబియన్ దీవుల నుంచి వెబ్‌సైట్ నిర్వహణ

హైదరాబాద్ , నవంబర్ 15 : సినిమాలను, వెబ్‌సిరీస్‌లను పైరసీ చేస్తూ వెబ్‌సైట్‌లో పెట్టిన ఐ బొమ్మ(ప్రస్తుతం బప్పమ్ టీవీ) నిర్వాహకుడు ఇమ్మడి రవిని పోలీసులు అరెస్టు చేశారు. పైరసీ విషయంలో పోలీసులకు గతంలో అతను సవాల్ చేశాడు. దమ్ముంటే పట్టుకోవాలని, అందరి పర్శనల్ వివరాలు బయటపెడతానంటూ బెదిరించాడు. ఈ బెదిరింపును పోలీసులు సీరియస్‌గా తీసుకొని ఇన్నిరోజులు కాపు కాసి ఆయన్ని పట్టుకున్నారు. హైదరాబాద్‌లోని కుకట్‌పల్లిలో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా విడుదలైన సినిమాలను అదే రోజు వెబ్‌సైట్‌లో పెడుతూ తీవ్ర చర్చనీయాంశమైందీ ఐ బొమ్మ పైరేటెడ్ వెబ్‌సైట్. ఈ అంశం ప్రస్తావనకు వచ్చిన ప్రతిసారి కూడా ఈ వెబ్‌సైట్‌పేరు సినిమా నిర్మాతల మధ్య చర్చకు వచ్చేది. పోలీసులకు నిర్మాతల మండలి ఫిర్యాదులు చేసేది. కానీ ఇంత వరకు సీరియస్‌గా యాక్షన్ తీసుకున్నది లేదు. ఈ మధ్యకాలంలో సినిమా పరిశ్రమ నుంచి ఒత్తిడి రావడంతో పోలీసులు గట్టి చర్యలు ప్రారంభించారు. అందులో భాగంగా నెల రోజుల క్రితం

(మిగతా 2వ పేజీలో)


# యాదాద్రి భువనగిరి జిల్లా వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

# గొల్లూరి గణేష్‌సాగర్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ.!

## రియల్ ఎస్టేట్ రంగంలో నిజాయితీ వ్యాపారానికి నిదర్శనం: గణేష్ సాగర్

### భ్రమరాంబిక ప్రాపర్టీ ఎం.డి బండారు మనుదీప్ - ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జీషన్ పటేల్

గణేష్ సాగర్ ప్రాపర్టీ కన్సల్టెంట్ అధినేత, యాదాద్రి జిల్లా వార్త మిర్రర్ స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్ పుట్టినరోజు సందర్భంగా ఎల్బీనగర్ లోని తన కార్యాలయంలో భ్రమరాంబిక ప్రాపర్టీ అధినేత బండారు మణిదీప్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జిశాన్ పటేల్ కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో అతి తక్కువ ధరలో ప్లాట్లు సేకరించి వారు ఇన్వెస్ట్ చేసే విధంగా కృషిచేసి వారు ఆర్థికంగా బలపడడానికి కృషి చేసే మా రియాల్టర్ గణేష్ సాగర్ జన్మదినం సందర్భంగా వారిని భ్రమరాంబిక ప్రాపర్టీస్ ప్రధాన కార్యాలయంలో జన్మదిన వేడుకలను జరిపామని తెలిపారు.





## పేద, ధనిక తార తమ్యం లేకుండా సమయస్ఫూర్తితో కొనసాగేదే స్నేహం!

### గణేష్ సాగరకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రబృందం!

యాదాద్రి భువనగిరి జిల్లా వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ పుట్టినరోజు సందర్భంగా సాగర్ కన్స్ట్రక్షన్ ,బిల్డర్ సూధం శేఖర్ సాగర్ మాట్లాడుతూ మంచి హితుడు స్నేహితుడు అవుతాడు జాతి, మత, పేద, ధనిక తారతనం లేకుండా సమయస్ఫూర్తితో సాగేదే స్నేహం, జీవితంలో మనం చేసే పనిలో ఎంత బిజీగా ఉన్నా వారంలో ఒకరోజు స్నేహితులు అందరూ కలిసి సరదాగా గడపాలనే ఒక నిబంధనను తీసుకొచ్చి ప్రతివారం స్నేహితులం కలిసేలా కృషి చేసిన మా మిత్రుడు గొల్లూరి గణేష్ సాగర్ జన్మదినం సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సాగర్ కన్స్ట్రక్షన్, బిల్డర్ సూదాం శేఖర్ సాగర్, ఎల్బీనగర్ క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఏలే భాస్కర్, అక్కనపల్లి వీరయ్య, కల్లెట్ల నర్సింగ్ సాగర్, చెన్నప్ప తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి**

వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ గొల్లూరి గణేష్ సాగర పుట్టినరోజు సందర్భంగా పలు రాజకీయ పార్టీ నాయకులు, రియల్ ఎస్టేట్ అధినేతలు, బి.సి సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, మిత్రులు, సీనియర్ పాత్రికేయులు గణేష్ సాగర్ కు ప్రత్యక్షంగా, పరోక్షంగా సోషల్ మీడియా వేదిక ద్వారా, చేరవాణి ద్వారా, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మిత్రులు కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు



## పాత్రికేయులు గణేష్ సాగర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన హయత్‌నగర్ బాడీ ఫ్యాక్టరీ జిమ్ ట్రేనర్ - జిమ్ సభ్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా వార్త మిర్రర్ స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్ పుట్టినరోజు సందర్భంగా హయత్ నగర్ లోని బాడీ ఫ్యాక్టరీ జిమ్ లో కొండల్ యాదవ్ ఆధ్వర్యంలో గణేష్ సాగర్ ని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండల్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజు వ్యాయామం చేయాలని ఆరోగ్యమే- మహాభాగ్యం అని నిత్యం వార్త మిర్రర్ పత్రిక తో ప్రజలను చైతన్యం పరుస్తూ వాకింగ్ తో ఉపయోగాలు, యోగాతో కలిగే లాభాలు, జిమ్ ద్వారా బాడీ ఫిట్నెస్ పలు సూచనలు వార్త మిర్రర్ పత్రికలో ప్రచురించి, ప్రజలను ఆరోగ్యం వైపు నడిపించిన వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ గారి జన్మదినం సందర్భంగా మా బాడీ ఫ్యాక్టరీ జిమ్ లో వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో జిమ్ ట్రైనర్, కొండల్ యాదవ్,జిమ్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో హరీశ్ పాత్రపై కవిత తీవ్రమైన విమర్శలు



తర్వాత, వాళ్లు హరీశ్ రావును కలిసి ఎవరికి ప్రచారం చేయాలని అడిగితే%ౌ% ఆయన కూడా 'మీరు అనుకునే వారికి మద్దతివ్వండి' అని చెప్పారని" కవిత ఆరోపించారు. బీఆర్ఎస్‌లో సభ్యుడిగా ఉన్న హరీశ్ రావు ఇలాంటి సమాధానం ఇవ్వడం పార్టీని ద్రోహం చేసినట్టేనని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. తాను బీఆర్ఎస్‌లో లేనందున ఉపఎన్నిక రాజకీయాలకు దూరంగా ఉన్నానని కానీ, హరీశ్ రావు మాత్రం పార్టీలో ఉండి కూడా పరోక్షంగా దూరమయ్యారని వ్యాఖ్యానించారు. ఎన్నిక ఫలితాల్లో బీఆర్ఎస్ ఓడిపోయినప్పుడు, బాధ్యత తనపై మోపకుండా ముందుగానే బాధ్యత తప్పించుకునే ప్రయత్నం ఇదేనని ఆమె అభిప్రాయపడ్డారు. హరీశ్ చేరిన చోట మాట్లాడితే తనపై ఒత్తిడి పెరిగి పార్టీ నుంచి బయటకు నెట్టేసిన విషయాన్ని గుర్తు చేసి విమర్శలు గుప్పించారు. అంతకుముందు తండ్రి మరణం వల్లే ఆయన ప్రచారంలో లేకపోయారని, లేదంటే ఆయన వచ్చి విజయం తెచ్చేవారని చెప్పేవారు అతి ప్రచారం చేస్తున్నారని కవిత ఎద్దేవా చేశారు. "ఇంట్లోనే ఉన్న దొంగను ఎవరికీ పట్టడం సాధ్యం కాదు" అని ఆమె వ్యాఖ్యానించారు. ఉపఎన్నికలో అనేక దాచిన కుట్రలు జరిగాయని, సరైన సమయం వచ్చినప్పుడు అన్నింటినీ బయటపెడతానని కవిత ప్రకటించారు.

**జాగృతి కార్యక్రమాల్లో పాల్గొన్న కవిత**

మెదక్ జిల్లాలో రెండు రోజులుగా జాగృతి నిర్వహించిన 'జనం బాట' కార్యక్రమానికి కవిత హాజరయ్యారు. శనివారం చిన్నశంకరంపేటలో మాజీ సీఎం కేసీఆర్ ప్రారంభించిన తొలి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. హవేలీ ఘనపూర్ మండలంలోని ధూప్‌సింగ్, కూచన్‌పల్లి గ్రామాల్లో రైతులతో మాట్లాడారు. పోలంపల్లిలో కేవల్ కిషన్ సమాధి వద్ద నివాళులు సమర్పించారు. అనంతరం మెదక్‌లో పత్రికావర్గాలతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పెద్ద స్థాయిలో అసంతృప్తి ఉన్నప్పటికీ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థికి భారీ మెజారిటీ రాకపోవడానికి ప్రధాన కారణం బీఆర్ఎస్ నేతలే క్షేత్రస్థాయిలో పని చేయకపోవడమేనని కవిత అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియాకే పరిమితమై పోయి ప్రజల మధ్యకు రావడం లేదని ఆమె మండిపడ్డారు.

**కేటీఆర్, హరీశ్‌పై కవిత విమర్శలు**

కేటీఆర్ ట్విటర్‌ను పక్కనపెట్టి ప్రజాక్షేత్రంలో ప్రత్యక్షంగా పని చేయాలని కవిత సూచించారు. "తాము పార్టీకి కృష్ణార్జునులమంటూ ఒకరినొకరు ప్రశంసించుకోవడం తప్ప, బృందాన్ని బలపర్చే పని ఎక్కడా కనిపించడం లేదు" అని ఆమె విమర్శించారు. ఉపఎన్నికల తర్వాత వేలాది బీఆర్ఎస్ కార్యకర్తలు జాగృతిలో చేరాలంటూ సంప్రదిస్తున్నారని వెల్లడించారు. బీఆర్ఎస్ నాయకులు ఆస్తులు కుప్పలుగా కూడబెట్టుకున్నారని, అయితే పార్టీ శక్తిని పెంచే దిశగా పనిచేయలేదని ఆమె ఆరోపించారు. చిన్న చింతకుంటలో మాజీ మంత్రి గంగుల కమలాకర్‌కు 15 ఎకరాల భూమి ఉందని, ఈ విషయాలు కేసీఆర్‌కు తెలియవని చెప్పారు. కేసీఆర్ కళ్లకు గంతలు కట్టి పార్టీ ద్వారా పుంజుకున్న పలువురు నేతలు వందల కోట్లు సంపాదించారని ఆమె ఆరోపించారు. జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వంటి నేతలు ఎలా ఇంత పెద్ద ఆస్తులు కూడబెట్టారో ప్రశ్నించారు. తన ఆస్తులు మాత్రం 2014కు ముందు ఉన్నవే ఇప్పటికీ ఉన్నాయని, అయినప్పటికీ ఈడీ%-%సీబీఐ మూడు నెలలు వేధించాయని ఆమె పేర్కొన్నారు. గతంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డికి బీఆర్ఎస్ టికెట్ రాకపోవడంతో కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేసి పార్టీని విడిచిపెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. అప్పట్లో హరీశ్ రావు కూడా పార్టీ అభ్యర్థికి మద్దతివ్వకపోవడంతోనే మరో పార్టీ గెలిచే పరిస్థితి ఏర్పడిందని కవిత అన్నారు. తిరిగి కేసీఆర్ దీక్ష విజయవంతమైన తర్వాత పద్మా పార్టీకి చేరగా, ఇప్పుడు ఆమెకు హరీశ్ రావు సపోర్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు.

# రాహుల్, ఖర్గే నుంచి రేవంత్‌కి అభినందనలు

ఈ సందర్భంగా జాతీయ నేతలకు పరిచయం చేశారు. నేతలు ఆయనను హర్షంగా అభినందించారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మరియు వ్యూహాలపై విస్తృత చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

**జూబ్లీ విజయాన్ని స్థానిక ఎన్నికల్లోనూ పునరావృతం చేయండి**

జూబ్లీహిల్స్‌లో పార్టీ విజయం ప్రభుత్వం పనితీరుపై ప్రజాభిప్రాయంగా భావించిన రాహుల్, ఖర్గే ఈ విజయం రాష్ట్ర కాంగ్రెస్‌కు శుభ సూచికమని అభినందించారు. అక్కడ కనిపించిన టీమ్‌వర్క్‌ను గ్రామ, పట్టణ స్థాయికి విస్తరించాలని, అదే ముద్రతో స్థానిక సంస్థల పోలింగ్‌లో విజయం సాధించాలని టాప్ లీడర్‌షిప్ సూచించినట్లు సమాచారం. రిజర్వేషన్ల అమలులో చట్టపరమైన సమస్యలు రాకుండా అన్ని వర్గాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు సాగాలని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వబడినట్లు తెలుస్తోంది. వీటన్నింటితో రాష్ట్రంలో స్థానిక ఎన్నికల వాతావరణం త్వరలోనే మొదలుకానుందనే సంకేతాలు వినిపిస్తున్నాయి. సోమవారం సమావేశం కానున్న మంత్రివర్గంలో ఈ విషయంపై ముఖ్య నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

**కేబినెట్‌లో స్పష్టత వస్తుంది: మహేశ్ గౌడ్**

స్థానిక ఎన్నికల తేదీలపై కేబినెట్ చర్చించి నిర్ణయం తీసుకుంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ తెలిపారు. కేంద్ర నేతలతో భేటీ అనంతరం మాట్లాడిన ఆయన, బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వడంలో పార్టీ కట్టుబడి ఉందని చెప్పారు. ఈ విషయంలో బీజేపీ అడ్డు తెచ్చిందని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో సాధించిన విజయంపై జాతీయ నాయకత్వం రాష్ట్ర నాయకులను, నవీన్ యాదవ్‌ను అభినందించినట్లు తెలిపారు.

**కపిల్ సిబల్ విందుకు రేవంత్ హాజరు**

రాజ్యసభ సభ్యుడు, ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ నిర్వహిస్తున్న 'దిల్‌సే విత్ కపిల్ సిబల్' డిజిటల్ కార్యక్రమం 100 ఎపిసోడ్‌లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన విందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు.

## కులతత్వ విషం, ముస్లింలీగ్-మావోయిస్టు కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించారు: నరేంద్ర మోదీ

తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ మిత్రపక్షాలు, కార్యకర్తలకు కూడా పరాజయం గురించి వివరించే పరిస్థితి ఆ పార్టీలో లేదని ఆయన విమర్శించారు. ఈవీఎంలు, ఎన్నికల సంఘం, ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను నిందించే సులభ మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంచుకుందని ఆయన అన్నారు. కులతత్వ విషాన్ని చిమ్ముతున్న వారిని ప్రజలు తిరస్కరిస్తారని బీహార్ ఎన్నికలు మరోసారి రుజువు చేశాయని ఆయన అన్నారు. దళితులు అధికంగా ఉండే 38 స్థానాల్లో ఎన్డీయే 34 స్థానాలను గెలుచుకుందని ఆయన తెలిపారు.

## ఎర్రవల్లిలో కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్ సమావేశం

దృష్టిలో ఉంచుకుని పార్టీ నిర్మాణం, శిక్షణా కార్యకలాపాలు, కేడర్ బలోపేతం వంటి అంశాలను వేగవంతం చేయాలని ఆదేశించారు.జూబ్లీహిల్స్ ఓటింగ్ ప్యాటర్న్‌ను ప్రతి బూత్ స్థాయిలో అధ్యయనం చేసి లోతైన విశ్లేషణ చేయాలని కేసీఆర్ స్పష్టం చేసినట్లు సమాచారం. ఉప ఎన్నికలో పార్టీ చేపట్టిన ప్రచార విధానాలు, నాయకుల సమన్వయం, అభ్యర్థి ఎంపిక వంటి విషయాలను సమావేశంలో సమీక్షించారు. కాంగ్రెస్ ఉపయోగించిన ప్రచార పద్ధతులు, వ్యూహాలు, గ్రౌండ్ మేనేజ్‌మెంట్‌పై కూడా కేసీఆర్ స్వయంగా పరిశీలించినట్లు తెలిసింది. కాంగ్రెస్ ఓటర్లను ప్రభావితం చేయడానికి ప్రలోభాలు, ఒత్తిడులు, అధికార దుర్వినియోగం వంటి అంశాల ప్రభావంతో ఫలితం ఆశించిన విధంగా రాలేదని బాధ్యతగల నేతలు భావించినట్లు తెలిసింది. అయితే కేడర్ కృషి, గ్రౌండ్‌లో బీఆర్ఎస్ వ్యవస్థ కేంద్రీకరణ వల్లే పార్టీ అభ్యర్థికి మంచి ఓట్లు వచ్చినట్లు కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న నేతలను ప్రశంసిస్తూ కేసీఆర్ ధైర్యం చెప్పినట్లు తెలుస్తోంది. త్వరలో తెలంగాణ భవన్ లేదా ఎర్రవల్లిలో పార్టీ విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలియజేశాయి.

# బీహార్‌లో ఓటమి వేళ లాలూ ప్రసాద్‌కు మరో షాక్... రాజకీయాలకు, కుటుంబానికి కుమార్తె గుడ్‌బై!



**రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన రోహిణి ఆచార్య**

**కుటుంబంతోను సంబంధాలను తెంచుకుంటున్నట్లు ప్రకటన**

**తేజస్వి యాదవ్ సన్నిహితులు తనను ఇలా చేయమని ఆదేశించారని వ్యాఖ్య**

ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె రోహిణి ఆచార్య రాజకీయాల నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నారు. అంతేకాదు, కుటుంబంతో సంబంధాలను కూడా తెంచుకుంటున్నట్లు ప్రకటించారు. ఇటీవల జరిగిన 2025 బీహార్ ఎన్నికల్లో ఆర్జేడీ ఘోర పరాజయం పాలై కేవలం 25 సీట్లకు పరిమితమైంది. మొత్తం 243 స్థానాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే 202 స్థానాలు గెలుచుకుని విజయం సాధించింది. ఈ ఓటమి నుంచి తేరుకోకముందే లాలూ ప్రసాద్ యాదవ్‌కు కుమార్తె రోహిణి ఆచార్య షాకిచ్చారు. రాజకీయాలకు, కుటుంబానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు ఆమె 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "నేను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నాను. అదే విధంగా నా కుటుంబంతో కూడా సంబంధాలు తెంచుకుంటున్నాను. సంజయ్ యాదవ్, రమీజ్ నన్ను ఇదే చేయమని అడిగారు" అంటూ ఆమె ఒక సంచలన ట్వీట్ చేశారు. తేజస్వి యాదవ్‌కు సన్నిహితులైన సంజయ్ యాదవ్ తనను తప్పుకోమని చెప్పారని ఆమె ఆరోపించారు. ఇలా ఎన్నికల్లో ఆర్జేడీ ఘోర పరాజయం పాలైన సమయంలో రోహిణి ఆచార్య ప్రకటన అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. రోహిణి ఆచార్య వృత్తీరీత్యా వైద్యురాలు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లోని సరన్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి బీజేపీ అభ్యర్థి రాజీవ్ ప్రతాప్ రూడీ చేతిలో ఓటమి పాలయ్యారు.



## శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 15 : మహేశ్వరం మండల పరిధిలోని అమీర్పేట్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా కను విందు చేసిన అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవ అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన వేద పండితులు ఆలయ ధర్మకర్తలు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలతో పాటు శాలువా మెమెంటోలతో సబితా ఇంద్రారెడ్డిని సత్కరించిన ఆలయ అర్చకులు నిర్వాహకులు ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు..



## శక్తివంతమైన సమాజ నిర్మాణం కోసం క్రీడలు ఎంతో దోహదపడతాయి..సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 15 : మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మున్సిపల్ గ్రౌండ్ లో అఖిల భారత సిరావి సమాజ్ భాగ్యనగర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌ను మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు శక్తివంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరావి సమాజ్ ప్రతినిధులు, క్లబ్ సభ్యులు, క్రీడాకారులు మరియు స్థానికులు విస్తృతంగా పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న బిజెపి నాయకులు

### - ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి నవంబర్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండల తిమ్మన్నపల్లి గ్రామానికి చెందిన జిడ్డు అనిత మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిజెపి నాయకుల ద్వారా తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చార్ల జనార్దన్ రెడ్డి మృతురాలికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తక్షణ ఆర్థిక సహాయం గా రూ" 5000 రూపాయలు అందజేయడం జరిగింది. కుటుంబానికి ఆధార్యపడద్దని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఊర్కొండ మండల ఉపాధ్యక్షులు శివుడు గ్రామ అధ్యక్షులు ముత్యాలు అంజనేయులు ఉప సర్పంచ్ రాజు పెద్ద నరసింహ లింగం చిన్న నరసింహ చంద్రశేఖర్ కృష్ణయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## మన్సూరాబాద్ డబుల్ బెడ్ రూమ్ లో మెగా వైద్య శిబిరం

### - ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఎల్బీనగర్,15 నవంబర్ మన్సూరాబాద్ ఆదర్శకాలనీలోని ఎరుకల నాంచారమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్, యూత్ ఫర్ సేవా ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ నుండి జనరల్ ఫిజీషియన్, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్ వైద్యులు 150 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు. ఈ శిబిరంలో జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు నరసింహమూర్తి, గణేష్, ఫిజియోథెరపిస్ట్ ఎం. శ్రీనివాస్, యూత్ ఫర్ సేవా ప్రతినిధులు చరణ్, రాజశేఖర్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి రఘువీర్ రెడ్డి, డబుల్ బెడ్ రూమ్ కాలనీ అధ్యక్షుడు గండికోట భీమరాజు, బి.సిద్దు, క్రాంతి, సైదులు, లింగయ్య, దుర్గయ్య, మెడికల్ క్యాంప్ కోఆర్డినేటర్ నర్సింగ్ రావు, విక్రమ్, మల్లారెడ్డి ఫార్మసీ కళాశాల విద్యార్థులు వాలంటీర్ లుగా పాల్గొన్నారు.

# కల్వకుర్తి బీసీ (బాలురు) గురుకులాలో దారుణం

- ఆట స్థలంలో తల పగిలిన విద్యార్థి
- 4 కుట్లతో విద్యార్థి తలకు కుట్లు
- 2 రోజుల క్రితం విద్యార్థులు నవ్వారు అంటూ చితకబాదిన టీచర్
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకు మణికంఠ






కల్వకుర్తి నవంబర్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి:- బిసి గురుకుల (బాలురు) పాఠశాలలో విద్యార్థి తల పగిలిన సంఘటన కల్వకుర్తి పట్టణంలో చోటు చేసుకుంది. ఈ విషయం పై బిసి సంఘ నాయకుడు మణికంఠ స్పందించి శనివారం పాఠశాలను తనిఖీ చేశారు. అక్కడే ఉన్న విద్యార్థి తల్లిదండ్రులను విషయం అడిగి తెలుసుకున్నాడు. విషయం పై ఆరా తీయగా టీచర్లు అందరూ నాకేం తెలియదు అంటూ బుకాయించడంతో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఫోన్ లో మాట్లాడి నిర్లక్ష్యంగా ఉన్న టీచర్లను సస్పెండ్ చేయాలని అన్నారు. అదేవిధంగా వంటశాలను పరిశీలించి నాణ్యత లేని సన్న బియ్యం విద్యార్థులకు ఎలా వండి పెడతారని మండిపడ్డాడు. బీసీ గురుకులలు దేశానికి ఆదర్శంగా ఉండాలన్నదే ఆర్ కృష్ణయ్య లక్ష్యం అని ఇలాంటి చర్యలను పునరావృతం కాకుండా చూడాలని అధికారులని కోరాడు.

## కాప్రా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడుగా బైరీ నవీన్ గౌడ్ నియామకం



వార్త మిర్రర్ కాప్రా ప్రతినిధి.. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షం లో కాప్రా డివిజన్ కార్యకర్తలు నాయకుల అందరి అభిప్రాయం మేరకు కాప్రా డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గా బైరీ నవీన్ గౌడ్ ని శనివారం రోజున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షం లో కాప్రా డివిజన్ అధ్యక్షుడు గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుంది. అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువ నాయకులు బైరీ నవీన్ గౌడ్ ను అభినందిస్తూ ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ నుండీ ప్రారంభమైన రాజకీయ ప్రస్థానం బి ఎల్ ఆర్ ట్రస్ట్ ఇంచార్జీ గా సేవలను అందిస్తూ ఎల్లారెడ్డి గూడా గ్రామ సేవా సంఘం అధ్యక్షులు గా విశిష్టమైన సేవలను అందించి, రాజకీయ రంగం లో అనుభవం ఉన్న కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి నవీన్ గౌడ్ అని బి ఆర్ ఎస్ పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షులు గా పార్టీ బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన అశాభావం ను వ్యక్తం చేస్తూ నవీన్ గౌడ్ కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. బైరీ నవీన్ గౌడ్ మాట్లాడుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తనపై నమ్మకం ఉంచి కాప్రా డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడుగా నియమించిన సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలుపుతూ బి ఆర్ ఎస్ పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కార్యకర్తలను సమన్వయ పరచుకుంటూ పార్టీ నీ బలోపేతం చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## దేశంలో తీవ్రవాదం కొత్తదారుల్లో ప్రారంభం కావడం దురదృష్టకరం

### సామాజిక భద్రత మనందరి ప్రధమ కర్తవ్యం - శ్రీరాములు అందెల



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 15 : ఢిల్లీ మరియు శ్రీనగర్‌లో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు స్పందించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో శ్రీరాములు మాట్లాడుతూ దేశ భద్రత మన అందరి సామాజిక బాధ్యత అని దేశంలో తీవ్రవాదం కొత్త దారుల్లో ఆరంభం కావడం దురదృష్టకరమని, ఉన్నతమైన వృత్తిలో ఉన్నవారు కూడా ప్రజల ప్రాణాలను హరించడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ తగు ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరుతూ మన పరిసరాల్లో, కాలనీలలో, గ్రామాల్లో అపరిచిత వస్తువులు, అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండటం ప్రతి పౌరుడి కర్తవ్యం అన్నారు. మన మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో అనాధికారికంగా విదేశీ వలసదారులు అక్రమంగా నివసిస్తున్నారు అనే అనుమానాలు ఉన్నాయని ఈ నేపథ్యంలో, మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని కాలనీ అధ్యక్షులు, సంఘ ప్రతినిధులు, మరియు ప్రజలంతా కలిసి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సుల్లోభద్రతపై ప్రజల్లో అవగాహన పెంచడం అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి అనుమానాస్పద విషయాలను సంబంధిత అధికారులకు ఎలా తెలియజేయాలి కాలనీలు, పంచాయతీలు స్థాయిలో విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై చర్చించి, సమిష్టిగా చర్యలు తీసుకుంటే మన సమాజం మరింత సురక్షితంగా ఉంటుందన్నారు. మన దేశ భద్రత మన బాధ్యత. మన మహేశ్వరం నియోజకవర్గాన్ని మన చేతులలో భద్రంగా ఉంచుకుందాం అని అన్నారు

## మల్టీ పర్పస్ రద్దు చేస్తూ జీవో నెంబర్ 51 సవరిస్తూ గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 15 : 2023 ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మ్యాన్ పేస్టు అమలు చేస్తూ మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేస్తూ జీవో నెంబర్ 51 నీ సవరిస్తూ 2025 జనాభా ప్రాతిపాదికన ఇప్పటికే పనిచేస్తున్న కార్మికుల యొక్క పేర్లు ఆన్ లైన్ లో పేర్లు నమోదు చేసి వారికి కూడా వేతనాలు ఇవ్వాలని గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు సకాలములో ప్రతి నెల నెల వేతనాలు అందక అప్పుల పాలు అవుతున్నారని వీరికి కూడా ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే ప్రతి నెల ఒకటో తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇస్తామని 2024 నవంబర్ నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ హైదరాబాద్ కి, జిల్లా, మండలాల వారిగా సిబ్బంది యొక్క బ్యాంక్ ఖాతాలు ఆధార్లు వివరాలు సేకరించండి అంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేసి నేటికి ఒక సంవత్సరం గడిసిన కానీ గ్రీన్ ఛానల్ వేతనాలు అమలు కాలేదు. తక్షణమే ఈ నెల 17 న జరిగే మంత్రి వర్గ కేబినెట్ సమావేశంలో ఈ డిమాండ్లు అమలు పర్చుటకూ, గ్రీన్ ఛానల్ ద్వారా ఇచ్చే వేతనాలు యొక్క జీవో జారీ చేసి అక్టోబర్ నెల యొక్క వేతనంతో నిరంతరం గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలని ఈ కేబినెట్ లో గౌరవ ముఖ్యమంత్రి, మంత్రి, అధికారులు ఈ మంత్రి వర్గ కేబినెట్ సమావేశంలో తీర్మానం చేసి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాం అని తెలంగాణా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి మల్లేశం ఒక ప్రకటన లో తెలిపారు

## హెూప్ పౌండేషన్ ఆద్వర్యంలో.. 158వ వారం అన్నదాన కార్యక్రమం



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : హెూప్ పౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ఆద్వర్యంలో హుడాకాలనీలోని హెూప్పౌండేషన్ కార్యాలయం వద్ద ప్రతి శనివారం అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. హెూప్ పౌండేషన్ ఆద్వర్యంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమంలో భాగంగా ఈ శనివారంతో 158 వారానికి చేరుకుంది. ఈ సంధర్భంగా సుమారు 3000 మంది పేదప్రజలు పాల్గొని అన్నసమారాధన గావించారు. ప్రతి శనివారం ఇక్కడికి వచ్చి కడుపునిండ భోజనం చేస్తున్నామని పలువురు పేద ప్రజలు తెలిపారు. రోజంతా కష్టపడితేగాని పూటగడవదు, కాని ప్రతి వారం ఇక్కడ మాత్రం ఉచితంగా భోజనం లభిస్తుందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గంగాదేవి పార్క్ లో వేదిక (స్టేజ్) నిర్మాణానికి భూమి పూజ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 15 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గంగాదేవి పార్క్ లో కీర్తిశేషులు సోమ రాధా జ్ఞాపకార్థం వారి భర్త సోమ రాజారెడ్డి, కుటుంబ సభ్యులు వేదిక (స్టేజ్) నిర్మించుటకు శనివారం రోజున కొబ్బరికాయలు కొట్టి, భూమి పూజ చేశారు.. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ఆహ్లాద కరమైన వాతావరణంలో గంగాదేవి పార్క్ ఉండడం, పక్కనే పెద్ద వాగు ప్రవహించడం, ప్రజల సౌకర్యార్థం ఒక హాలు (స్టేజ్ ) నా భార్య పేరు మీద నిర్మించడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామ సేవా సమితి సభ్యులు, యువకులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ పూర్ గ్రామంలో గొరిల్లా హల్చల్- ఊరు విడిచి కోతులు పరార్.

### కోతుల బెడద నివారణ కోసం గొరిల్లా డ్రెస్ అందజేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో కోతుల బెడద ఎక్కువ ఉండడంతో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ వినూత్న ఆలోచనతో గొరిల్లా వేషధారణకు సంబంధించిన డ్రెస్ ను అందజేశారు. గొరిల్లా డ్రెస్ వేసుకొని గ్రామంలో తిరగడంతో కోతులు పారిపోవడం విశేషం ఈ కార్యక్రమంలో భువనగిరి మండల ఎంపీడీవో శ్రీనివాస్ మరియు గ్రామ యువత మరియు గ్రామా ప్రజలు పాల్గొన్నారు



## పెదపూడి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా మియాపూర్‌లో అన్న దాన కార్యక్రమం

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ప్రసాద్ ఫౌండేషన్ సభ్యులు మియాపూర్ 108 డివిజన్ ప్రగతి ఎంక్లేవ్ వాస్తవ్యుడు పెదపూడి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రాజేష్ ను కలిసి హృదయపూర్వక జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా పెదపూడి రాజేష్ మియాపూర్ బొల్లారం చౌరస్తాలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ప్రసాద్ టీం పాల్గొన్నారు. మియాపూర్ 108 డివిజన్ నుండి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, సుదులగుంట్ల ప్రసాద్ చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, మధు సుధన్ రెడ్డి, తులసి, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, పవన్, బాలు, అభిజిత్, రాము, లక్ష్మణ్, నరేష్ (నాని) లు పెదపూడి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. సాంప్రదాయ శాలువాతో పెదపూడి రాజేష్ ను సత్కరించడంజరిగింది.

# నాగార్జునసాగర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇంజక్షన్ వికటించి 17 మంది చిన్నారులకు అస్వస్థత

## సంఘటనపై కమిటీ నివేదిక ఆధారంగా కఠిన చర్యలు: అదనపు కలెక్టర్ అమిత్






మిర్యాలగూడ నవంబర్ 15:-( వార్త మిర్రర్) : నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ఏరియా హాస్పిటల్ లో శుక్రవారం రాత్రి 17 మంది చిన్నారులకు వైద్యం వికటించిన విషయం తెలుసుకున్న నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయన్ అమిత్ హుటాహుటిన సాగర్ చేరుకొని ఆసుపత్రిలో వైద్యం వికటించి చికిత్స పొందుతున్న చిన్నారులను నల్లగొండ జిల్లా ఆసుపత్రుల కో ఆర్డినేటర్ మాత్రునాయక్ తో కలిసి పరామర్శించి వివరాలను తెలుసుకున్నారు. ఆస్పత్రిలో చిన్నారులకు అందజేస్తున్న చికిత్స విధానాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ భాను ప్రసాద్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇంజక్షన్ వికటించి 12 మంది చిన్నారులు అస్వస్థతకు గురయ్యారని ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉందని పేర్కొన్నారు. ఈ సంఘటనపై విచారణ కమిటీ వేశామని, కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని ఆయన అన్నారు.

# జాతీయ స్థాయిలో లోక్ అదాలత్ లోనే కాకుండ ప్రతి రోజు కేసులు పరిష్కరించుకోవచ్చు

### ఎడిజె చంద్రశేఖర్ రావు

మిర్యాలగూడ నవంబర్ 15:-( వార్త మిర్రర్ ) మూడు నెలలకోసారి జరిగే జాతీయ లోక్ అదాలత్ కాక ప్రతి రోజు కోర్టుల్లో లోక్ అదాలత్ లు నిర్వహిస్తారని సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి కెవి.చంద్రశేఖర్ రావు అన్నారు. శనివారం స్థానిక కోర్టు సముదాయ ఆవరణలో ప్రత్యేక లోక్ అదాలత్ ను ప్రారంభించి మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న లోక్ అదాలత్ లో కక్షిదారులు, ఫిర్యాదుదారులు పరస్పరం చర్చించి రాజీమార్గంలో దీర్ఘకాలిక పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలని కోరారు. మోటార్ వెహికల్ యాక్ట్ కింద ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి రూ. 5లక్షలు క్లెయిమ్ చేస్తూ కేసు వేశారని రాజమార్గంలో రూ.2.35లక్షలు పొందారని ఆయనను ఆదర్శంగా తీసుకుని పరిష్కార దిశగా వెళ్లాలని, మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. అదనపు జిల్లా కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల్లో ఎడిజె చంద్రశేఖర్ రావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, రెండో జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్ లు సివిల్ 2, క్రిమినల్ 20, డిడి, పెట్టి కేసులు 528 పరిష్కరించారు.




అదాలత్ లో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు దీపారాణి, సుధాకర్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నేతి సత్యనారాయణ, ఎ.భూపతిరెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, రూరల్ ఇన్స్పెక్టర్ పిఎన్డి. ప్రసాద్, ఎస్ఐ ఏం. లక్ష్మయ్య, వాడపల్లి ఎస్ఐ సతీశ్ రెడ్డి, న్యాయవాదులు వేలాద్రి, సిహెచ్.రఘురామారావు, ఎండి.ఇబ్రహీం, రాయారపు భాస్కర్ నాయుడు, కొంకవెంకన్న,నాగరాజు, పి.కిరణ్,జె. ఎల్లయ్య, ఎ.లచ్చిరాం, బివి.రవి పాల్గొన్నారు.

# ప్రజలందరిపై గోవిందుడి అనుగ్రహం ఉండాలి: కేఎల్ ఆర్

### శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకున్న లక్ష్మారెడ్డి

### అమీర్ పేట గ్రామస్తులు కేఎల్ఆర్ కి ఘన స్వాగతం పలికారు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 15 : మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్ పేట గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి 17వ బ్రహ్మోత్సవాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్తీకమాస శనివారం ఏడుకొండలవాడిని దర్శించుకోవటం అదృష్టమన్నారు. స్వామివారి అనుగ్రహం మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సహా కాంగ్రెస్ నాయకులు కెఎల్ఆర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య సత్తినేని వెంకట్ రామ్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కందుకూరు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండురంగా రెడ్డి మహేశ్వరం మార్కెట్ కమిటీ సభ్యులు,కందుకూరు మండలం,మహేశ్వరం గ్రామీణ పట్టణ అధ్యక్షులు లాజర్, మహేశ్వరం నియోజకవర్గం లో వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అమీర్‌పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అమీర్‌పెట్ గ్రామ శాఖ అధ్యక్షులు హైతాబాద్ రాజేందర్ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి ఇందిరమ్మ కమిటీ సభ్యులు కడల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మోదీ చిత్రపటం తొలగింపు బడంగ్‌పేట్‌లో అలజడి

### కమిషనర్ వ్యవహారం పూర్తిగా వివక్షపూరితం - బీజేపీ నాయకుల గగ్గోలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 15 : మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాన్ని కమిషనర్ తొలగించడం, అలాగే ఆయన జన్మదిన శుభాకాంక్షల కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను 24 గంటలు పూర్తికాకముందే తొలగించడంస్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, ఆగ్రహానికి దారితీసింది బీజేపీ శ్రేణులు మరియు స్థానిక ప్రజలు కలిసి కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటు చేసిన మోదీ చిత్రపటాన్ని అకస్మాత్తుగా తొలగించడం పూర్తిస్థాయి రాజకీయ వివాదానికి కారణమైందికమిషనర్ వ్యవహారశైలికి వివక్షాత్మక వైఖరికి తీవ్ర నిరసనగా, స్థానిక ప్రజలు మరియు బీజేపీ నాయకులు కలిసి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మోదీ చిత్రపటాన్ని మళ్లీ ఏర్పాటు చేశారు.దేశ ప్రధానమంత్రిపై ప్రజల్లో ఉన్న గౌరవాన్ని దెబ్బతీసేలా నిర్ణయాలు తీసుకోవడం సహనం చెరిపేసే చర్య అని అన్నారు కాంగ్రెస్ ఒత్తిళ్లకు లొంగి పనిచేస్తున్న కమిషనర్ బీజేపీ ఆరోపణ మోదీ ఫ్లెక్సీలు 24 గంటలు పూర్తికాకముందే తొలగించగా, ఇతర నాయకుల ఫ్లెక్సీలు రోజుల తరబడి అలాగే ఉంచడం పరిపాలనలో పాక్షికతకు బహిరంగ నిదర్శనం అని బీజేపీ మండిపడింది.బీజేపీ బడంగ్‌పేట్ అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంయుక్తంగా పేర్కొన్నారుమున్సిపల్ కమిషనర్ నిష్పాక్షిక అధికారిలా కాకుండా కాంగ్రెస్ నాయకుల ఒత్తిడులకు లోనై నిర్ణయాలు తీసుకుంటున్నారు. మోదీ చిత్రపటం తొలగించడం, ఫ్లెక్సీలను వేగంగా తొలగించడం దేశ ప్రధానమంత్రికి చేసిన అవమానం. ఇలాంటి చర్యలను ప్రజలు సహించరు అని పేర్కొన్నారు.ఎవరి ఆదేశాలపై మోదీ చిత్రపటం తొలగించబడింది?ఫ్లెక్సీలపై సమాన నిబంధనలు ఎందుకు అమలు చేయలేదు? కమిషనర్ నిష్పాక్షికత ఎక్కడ? పరిపాలనలో నిష్పాక్షికత తప్పనిసరి బీజేపీ హెచ్చరించింది దేశ ప్రధానమంత్రిపై ప్రజల గౌరవానికి భంగం కలిగించే నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీజేపీ తీవ్రంగా పేర్కొంది.భవిష్యత్తులో ఇలాంటి వివక్షాత్మక చర్యలు పునరావృతం కాకుండా అధికారులు నిష్పక్షికంగా పనిచేయాలని బీజేపీ స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్,ప్రధాన కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, ముల్లిధర్ రెడ్డి,సీనియర్ నాయకులు రేసు నరసింహారెడ్డి ఉపాధ్యక్షులు క్యారాగారి అరవింద్,అగ్రిసెట్టి సైదులు ఏ. యాది రెడ్డి,రామాచారి, మురళీధర్ రెడ్డి, సతీష్ నంద, కిరణ్ రాజ్ మధుతేజ అఖిల్, కృష్ణ యాదవ్, మల్లేష్,సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పర్సనల్ హైజిన్, పోషకాహారం పై అవగాహన కార్యక్రమం






మిర్యాలగూడ నవంబర్ 15:-( వార్త మిర్రర్) దామరచర్ల ఐసీడిఎస్ ప్రాజెక్టు పరిధిలోగల మండలం తోపుచర్ల గ్రామ హై స్కూల్ లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమము నిర్వహించారు. లీగల్ ఆఫీసర్ వెంకన్న మాట్లాడుతూ కిశోర బాలబాలికలకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, బాల్యవివాహం చేస్తే అందుకు శిక్షలు జరిమానాలు గురించి వివరించారు. పిల్లలకు అక్రమ దత్తత, శిశువిక్రయాలు, భ్రూణహత్యలవల్ల కలిగే శిక్షలు వాటి గురించి పిల్లలకు అవసరమయ్యే హెల్ప్ లైన్లు 1098,100 పిల్లలకు తెలిపారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పర్సనల్ హైజిన్ గురించి పోషకాహారం గురించి తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్స్ జె.నాగమణి, జి.లక్ష్మి , హై స్కూల్ హెచ్ఎం అరుణకుమారి, హై స్కూల్ టీచర్స్ జి.రమేష్, ఎండి.జాఫర్, డి.సాయికుమార్, డి. స్వాతి, వి.శ్రీనివాసులు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం రమేష్, ఐసిపిఎస్ రమణి,ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ కవిత, అంగన్వాడీ టీచర్లు చంద్రకళ,లలిత, తిరుపతమ్మ, బాల బాలికలు పాల్గొన్నారు.



# గండ్లూరీ"జంటకు"తనగుల"దీవెన

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 15... కీర్తిశేషులు గండ్లూరి రంగారావు, ఉమామహేశ్వరి కుమారుడు సాయి కిషన్ వధువు లక్ష్మి మేఘన (చెరువు మల్లికార్జున శర్మ మంజుల పుత్రిక) వివాహం నగరంలో అంగరంగ వైభవంగా జరిగింది. వేద బ్రాహ్మణోత్తముల మంత్రోచ్ఛరణల మధ్య నూతన వధూవరులు ఏకమై తమ నూతన దాంపత్య జీవితానికి ముఖ్యమైన మూడుముళ్ల బంధానికి శనివారం ఉదయం నిమిషాలకు వివాహం జరిగింది. జిల్లెలగూడలోని హొటల్ స్వాగత్ గ్రాండ్ కన్వెన్షన్ భాస్కర హాల్లో ఘనంగా జరిగిన వివాహ మహోత్సవ వేడుకకు టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్, డాక్టర్ తనుగుల జితేందర్ రావు బంధుమిత్రులతో ఈ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులకు, ఆహ్వానితులు కన్నంరాజు వెంకటేశ్వరరావు శైలజ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# మహేశ్వరం నియోజకవర్గంలో కె ఎల్ ఆర్ విస్తృత పర్యటన

### -జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ విజయంపై ఆనందోత్సవాలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 15 : మహేశ్వరం నియోజకవర్గంలో శనివారం విస్తృతంగా పర్యటించిన కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. తొలుత ఉదయమే కార్యాలయానికి చేరుకున్న కిచ్చెన్న... ప్రజాసమస్యలు, పార్టీ సంస్థగత ఎన్నికలు, జూబ్లీహిల్స్ విజయంపై హస్తం నేతలతో చర్చించారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేసిన నాయకులను అభినందించారు.-అనంతరం మహేశ్వరం మండలం ఎన్ డి తండాలో గ్రామపంచాయతీ బిల్డింగ్ కు భూమి పూజ చేశారు.అమీర్ పేటలో కొలువై ఉన్న విశిష్ట దేవాలయం శ్రీ వేంకటేశ్వర స్వామి 17వ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని దేవదేవుడికి పూజలు చేశారు.ఇమామ్ గూడ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్టీ కార్యకర్త వివాహానికి హాజరయ్యారు.సాగర్ హైవే రాగన్నగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎ వి ఎస్ హాస్పటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.గుర్రంగూడలో కాంగ్రెస్ సీనియర్ నేత గుర్రం లక్ష్మారెడ్డి గుండెపోటుతో మరణించటంతో నివాళి అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తర్వాత తుక్కుగూడ కార్యాలయానికి చేరుకుని త్వరలో జరగనున్న సర్పంచ్ ఎన్నికలపై నేతలతో సుధీర్ఘంగా చర్చించారు.



# పేద వారి కలలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇల్లు: చిగిరింత పారిజాత

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 15 : మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని కుర్మలగూడ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇల్లు లబ్ది పొంది నూతనంగా నిర్మించిన కుర్మల్ గూడ కి చెందిన లబ్ధిదారుడు గిరి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి మంత్రి వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పేద వారి కలలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పేదల ప్రభుత్వంలో పేదలకు మంచి జరుగుతుందని పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం ఎన్నడు పేదలను పట్టించుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, గిరి ముదిరాజ్, ఆనంద్ రెడ్డి పాల్గొన్నారు.



# దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు సహకార సంస్థలు సహకారం

### పోచంపల్లి కో- ఆపరేటివ్ బ్యాంకు లో 72వ సహకార వారోత్సవాలు

### చైర్మన్ తడక రమేష్ సి.ఇ.ఓ సీత శ్రీనివాస్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 15 : దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు సహకార సంస్థలు సహకారం అందిస్తున్నాయని చైర్మన్ తడక రమేష్ సి.ఇ.ఓ సీత శ్రీనివాస్ అన్నారు పోచంపల్లి కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కేంద్ర కార్యాలయం నందు 72వ సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సహకార వారోత్సవ జెండాను బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. తదనంతరం సహకార గీతాన్ని ఆలపించడం జరిగింది. దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు సహకార సంస్థలు విశేష తోడ్పాటు నందిస్తున్నాయని సి.ఇ.ఓ సీత శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తడక రమేష్, వైస్ చైర్మన్ భారత రాజేంద్ర ప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం ఏలె హరిశంకర్, సూరిపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కాన కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్లస్వామి, బిట్టు భాస్కర్, మక్తాల నర్సింహ సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, మేనేజర్ రచన, శ్రీనివాస్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన శాఖ ఆధ్వర్యంలో బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలు

**కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జన జాతీయ గౌరవ దివాస్ వారోత్సవాలు**

**25 ఏళ్లకే దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప వ్యక్తి బిర్సా ముండా**

**జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి చత్రు నాయక్**






దేవరకొండ నవంబర్ 15 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో స్థానిక బంజారా భవన్ లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివాసి నాయకుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్గొండ జిల్లా గిరిజన శాఖ అధికారి ఛత్రు నాయక్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి మాట్లాడుతూ బిర్సా ముండా ఆదివాసీలకు చేసిన సేవలు మరువలేని అని ఆయన సేవను గుర్తించి కేంద్ర ప్రభుత్వం జన జాతీయ గౌరవ్ దివాస్ వారోత్సవాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా అధికారి ఛత్రు నాయక్ మాట్లాడుతూ 25 ఏళ్లకే దేశం కోసం ప్రాణం త్యాగం చేసిన బిర్సాముండాను స్మరిస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నవంబర్ 01 తేదీ నుండి 15వ తేదీ వరకు దేశవ్యాప్తంగా దిర్సముండా జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. అంతేకాకుండా గిరిజన నాయకుడు పోరాటం వారసత్వాన్ని స్మరించుకుంటూ ఆధునిక భారతదేశ చరిత్రలో ఈ దిగ్గజ వ్యక్తి 150 జయంతి వేడుకలను దేశం ఏడాది పొడవునా నిర్వహిస్తూ ఆయన ఆకాంక్షలు స్వేచ్ఛ న్యాయం గుర్తింపు గౌరవం మన దేశ యువతకు మరింత స్ఫూర్తినిస్తాయని వారు తెలిపారు. బంజారా నాయకులు మాట్లాడుతూ బిర్సా ముండా స్ఫూర్తితో గిరిజన సమాజానికి కృషి చేయాలని గిరిజన సంస్కృతి మరుగున పడకుండా గ్రామాలలో స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలు నిర్వహించాలని వారు తెలిపారు. గిరిజన సంస్కృతి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని ఆ సంస్కృతి మరుగున పడకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరిన్ని అవగాహన కార్యక్రమంలో తాండ గ్రామాల స్థాయిలో నిర్వహించాలని వారు కోరారు. అనంతరం విద్యార్థులు బంజారా వేషధారణలో నృత్యాలతో అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు టుడే డిప్యూటీ కలెక్టర్ ప్రవీణ్ నాయక్, ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో డానియల్ జిల్లా సహాయ అధికారి శ్రీనివాస్ ఏవో పార్థ సారథి ఎం సి ఓ డివీ నాయక్ బంజారా నాయకులు లక్ష్మ నాయక్ పాపా నాయ క్ రామ్ సింగ్ నాయక్ వసతి గృహ సంక్షేమ అధికారులు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీఈటీలు ఏఎన్ఎంలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ విజయంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల విజయోత్సవ సంబరాలు..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో ఘన విజయాన్ని సాధించిన నవీన్ యాదవ్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఈ చారిత్రాత్మక విజయం తెలంగాణ రాష్ట్ర మాన్యమయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి నాయకత్వానికి, ప్రజల అచంచల విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. ఈ విశిష్ట విజయాన్ని పురస్కరించుకొని, మియాపూర్ ఆర్బీఆర్ ప్రాంగణంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో రాచమల్ల భాస్కర్ గౌడ్ ,పెద్దలు,స్థానిక నాయకులు, యువత, కార్యకర్తలు, ప్రజలు విస్తృతంగా పాల్గొని సంబరాలను సందడిగా జరిపారు. ఈ సందర్భంగా మిఠాయిల పంపిణీ కూడా జరిగింది. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ విజయం ప్రజల తీర్పు, ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. నవీన్ యాదవ్ విజయం యువ నాయకత్వం, ప్రజాసేవ పట్ల అంకితభావం గెలిచిందని అభినందించారు. రాష్ట్ర అభివృద్ధి, పారదర్శక పాలన దిశగా రేవంత్ రెడ్డి నాయకత్వం ప్రజలకు ఆశాజ్యోతి కల్పిస్తుందని అన్నారు. మియాపూర్ ప్రజలతో కలిసి పనిచేసి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల భాస్కర్ గౌడ్ , సుబ్బారావు, చక్రపాణి, మధు, వెంకటేశ్వరరావు, రమేష్, రాజేష్, కామినేని వాసు ,సుబ్బరాయుడు, నరసింహ, రమేష్, వంశీ, వినోద్, ప్రవీణ్, సతీష్, సాయి నిఖిల్, రత్నచారి, సుబ్బ నాయుడు, బాలకృష్ణ, కార్యకర్తలు, పలువురు నాయకులు పాల్గొన్నారు

# తూప్రాన్ పేటలో రోడ్డు పనులకు శంకుస్థాపన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 15

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తుందని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్ గ్రామం గ్రీన్ స్టార్ కాలనీ రోడ్డు నిర్మాణ పనులకు మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్ వ్యసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ లు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. పట్టణాలను, గ్రామాలను సమానంగా అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం ముందుందన్నారు. అందులో భాగంగానే ప్రజల సౌకర్యార్థం గ్రామ పంచాయతీ నిధులతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ సొంతమన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, గ్రామ ప్రత్యేకాధికారి ముత్యాల నాగరాజు, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ చిమ్ముల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెంచల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చక్రం జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ ఏనుగు మాధవ రెడ్డి, ముప్ప జంగారెడ్డి, గంధం ఆంజనేయులు, వర్కురి యాదయ్య, మునుకుంట్ల నర్సింహా, చక్రం మల్లేష్, ముద్దంగుల యాదయ్య, దండుగుల వెంకటేష్, పరిధం శేఖర్, వర్కురి జంగయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు చిర్కూరి రంగారెడ్డి, బెల్లి నర్సింహా, ఏర్పుల రామలింగయ్య, గంధం శంకర్, వర్కురి బాలరాజ్, ఏనుగు వెంకట్ రెడ్డి, గణేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను పరిశీలించిన కలెక్టర్ త్రిపాఠి





డిండి నవంబర్ 15 వార్త మిర్రర్ ::డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్ట్, నక్కలగండి తండా ఆర్ అండ్ ఆర్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం పరిశీలించారు.

గత నెల కురిసిన భారీ వర్షాల కారణంగా డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో వరద పరిస్థితిని ఆమె పరిశీలించారు. ముఖ్యంగా డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన నక్కలగంటి తాండ, అలాగే రిజర్వాయర్ కట్టను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులు 95 శాతం పూర్తయినందున తక్కిన 5 శాతం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిండి ప్రాజెక్టు దిగువ బాగాన ఉన్న రైతులు జిల్లా కలెక్టర్ ను కలిసి ఊట నీటి కారణంగా తమకు ఇబ్బంది కలుగుతున్నదని, తమకు కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఆర్ డి ఓ రమణా రెడ్డి,పర్యవేక్షక ఇంజనీర్ భద్రు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ ,డి ఈ చక్రపాణి, పవన్, తదితరులు ఉన్నారు .

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఈ.ఎల్.వి ఫౌండేషన్.



ప్రత్యేక ప్రతినిధి నంబర్ 15( వార్త మిర్రర్)

చండూర్ మండలం చామలపల్లి గ్రామంలో కలకొండ యాలాద్రి , యాదమ్మ,భార్య భర్తలు ఇద్దరు ఒకేసారి అనారోగ్యనికి గురయ్యారు వైద్యం ఖర్చులకోసం వారికి ఉన్న భూమి మరియు జీవనోపాధి కోసం కోన్న మేకలు కూడా అమ్మి , లక్షలతో కూడిన వైద్యం చేయించిన దక్కని ప్రాణం చివరి కి కలకొండ యాలాద్రి అనారోగ్యంతో మరణించాడు ఈ వార్త తెలిసిన ఈ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్, డైరెక్టర్ అశోక్ చలించి ఫండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటల్ బియ్యం తక్షణ సహాయంగా కుటుంబ సభ్యులకు అందచేశారు. ఇంక ముందు ఈ.ఎల్.వి ఫౌండేషన్ మీకోసం ఆరోగ్యం, విద్య, ఉద్యోగ ఉపాధి ఫౌండేషన్ లక్ష్యం అని, పేద ప్రజలకు అండగా ఉంటుందని చెప్పారు. నారపాక అంజి, ఆకుల రాములు, గుండెల శ్రవణ్, ఈ కార్యక్రమంలో కలకొండ రాములు, సైదులు, భిక్షం జిల్లా పెద్దలు, మంగళంపల్లి శేఖర్, గుండెల యేసు, భాస్కర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీ మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు గా పనగట్ల చక్రపాణి గౌడ్

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్ 15 :తెలంగాణ రాజ్యాధికార పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులుగా పనగట్ల చక్రపాణి గౌడ్ ను నియమించారు. రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరిశంకర్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లన్న జిల్లా పార్టీ అధ్యక్షులు పనగట్ల చక్రపాణి గౌడ్ ని, పార్టీ ప్రధాన కార్యదర్శి సంజీవ ని అభినందించారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణంలో చురుకుగా పాల్గొని, బలోపేతం కొసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య గౌడ్,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కాకుల సంజీవ ,తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ ,బి.లింగం యాదవ్, మచ్చ పాండు గౌడ్, జి క్రిష్ణ కుమార్,కాసుల ఆంజనేయులు గౌడ్, పులిపాటి శ్రీనివాస్, నర్సింగ్ రావు, కె సతీశ్ కుమార్,బి నాగరాజు, టి కొటయ్య ,జి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మట్టపల్లి యాదయ్య కుటుంబానికి 100 కేజీల బియ్యాన్ని అందజేసిన..సూర్వి నరసింహ గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 15

చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తాళ్లసింగారం గ్రామంలో 2 వార్డు కు చెందిన మట్టపల్లి యాదయ్య ఇటీవల చనిపోవడం జరిగింది. వారి కుటుంబానికి 100 కేజీల బియ్యాన్ని కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొనకొండ బాలయ్య, బొంగు లక్ష్మయ్య, గ్రామ పెద్దలు దొనకొండ శీను, మట్టపల్లి యాదగిరి,నాగిళ్ల భూపాల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు...



## నాగులకుంటను సుందరీ కరణ చేయాలి.. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు..ఎండి పాషా

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 15

చౌటుప్పల మున్సిపాలిటీలోని నాగులకుంట ను సిపిఎం పార్టీ చౌటుప్పల్ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,గోశిక కరుణాకర్ మాట్లాడుతూ చౌటుప్పల మున్సిపాలిటీలో నడి బొడ్డున నాగులకుంటగా 100 సంవత్సరాల క్రితం ఏర్పడినటువంటి కుంటలోకి వర్షం నీరుతో మాత్రమే ఉండే కుంట లోకి చుట్టూ మురికి నీరు కూడా కుంటలోకి రావడం వల్ల కుంట నుండి అలుగు వెళ్లకుండా ఆ నీరు మొత్తం మురికితో మారిపోయి దుర్గంధం, దోమలు, పందులు, విపరీతముగా సంచరించడం వల్ల చుట్టుపక్కల ఉన్న ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలక మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో నాగులకుంటను సుందరీ కరణ చేస్తామని చెప్పి కొంత మేరకు చేసి వదిలేయడం వల్ల నాగులకుంట మొత్తం చెత్తతో నిండి దుర్గంధాన్ని వెదజల్లుతుందని ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి ఆ మురుగునీరుని తొలగించి చుట్టూ పచ్చని చెట్ల తోటి పార్కు గా ఏర్పాటు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సీనియర్ నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, రాజు, శ్రీను, కాలనీవాసులు, పాల్గొనడం జరిగింది..



## శ్రీశ్రీశ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో శివ పంచాయతన విగ్రహ ప్రతిష్టాపన

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 15( వార్త మిర్రర్):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని గుడి గుట్ట శిరిడి సాయిబాబా దేవాలయంలో శ్రీశ్రీశ్రీ శంఖారానంద స్వామీజీ ఆధ్వర్యంలో భాగ్యం జంగయ్య రమాదేవి పుణ్య దంపతులచే, గణపతి పూజ, హోమం, శివ పంచాయతన విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించడం జరిగింది. సంధ్యా కాలము లోదీపార్చన జరిగినది .శ్రీశ్రీశ్రీ దయానంద స్వామి షాద్నగర్ రామకోటి మలయాళ ఆశ్రమ పీఠాధిపతులు, శ్రీశ్రీశ్రీ జయదేవనంద స్వామి తాడిపత్రి ఆశ్రమం, సోలాపూర్ గాజుల శ్రీనివాసులు పద్మ బ్రాహ్మణ పంతులు,ఏలే వాసుదేవ్ పంతులచే శివపంచాయతన విగ్ర ప్రతిష్టాపన జరిగినది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, గ్రామ భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.